# ఎన్.యం.యం.ఎస్ హాజరులో 100% పారదర్శకత పాటించాలి

-డ్వామా పథక సంచాలకులు-సి.వి. శ్రీనివాస ప్రసాద్...





**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 26**

పెళ్లకూరు మండలంలోని జీలపాటూరు పంచాయతీ లో జరుగుతున్న వరవ కాలువ పనులను పథక సంచాలకులు పరిశీలించి, ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ 10 మంది శ్రామికులు ఒక గ్రూప్ గా ఏర్పడి 3గురు శ్రామికులు గడ్డపార పని,3గురు శ్రామికులు పార తో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ, 4గురు శ్రామికులు బుట్ట గిన్నెలులో మట్టి ని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1800 రూపాయలు, 100 రోజులు కి 30000 వేల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలని పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్ తెలియజేసారు. ఎన్.యం.యం.ఎస్ హాజరులో 100% పారదర్శకత పాటించాలి. పని చేస్తూన్న శ్రామికులు నష్టపోకుండా, వారి శ్రమను దోచుకోకుండా ఎన్.యం.యం.ఎస్ హాజరులో 100% పారదర్శకత పాటించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ప్రతీ రోజూ గ్రామ స్థాయిలో పని చేస్తున్న శ్రామికుల ఫొటోస్ ని మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు వెరిఫికేషన్ చేసి తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పథక సంచాలకుల డ్వామా వారు ఉపాధి హామీ సిబ్బందికి తెలియజేసినారు. ఉపాధి హామీ పథకం ద్వారా మినీ గోకులంలను సద్వినియోగం చేసుకోండి ఉపాధి హామీ పథకం ద్వారా మినీ గోకులంలను పశువులు ఉన్న రైతులు వెటర్నరీ డిపార్ట్మెంట్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే అర్హతలను పరిశీలించి వెటర్నరీ డిపార్ట్మెంట్ వారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి మినీ గోకులంల శాంక్షన్ కొరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుంది, శాంక్షన్ వచ్చిన పిదప గోకులంలో నిర్మించుకొని లబ్ధి పొందవచ్చు అని పథక సంచాలకుల డ్వామా వారు తెలియజేశారు, అదేవిధంగా ఫాడర్, పశుగ్రాస పెంపకమును కూడా ఉపాధి హామీ పథకం ద్వారా శాంక్షన్ తీసుకొని లబ్ధి పొందవచ్చు అని పథక సంచాలకుల డ్వామా వారు తెలియజేశారు.

**రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు...:** నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ,సపోటా కొబ్బరి,సీతాఫలం,దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు,మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్స రాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినం దుకు ఆర్థిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమం లో అధనపు కార్యక్రమాధికారులు డి. చంద్రశేఖర్ రాజు,ఎపిడి ప్రేమ కుమార్ గారు జూనియర్ ఇంజనీర్ శ్రీ బాలాజి రావ్,టెక్నికల్ అసిస్టెంట్ సోము, నాగరాజు,అరుణ, క్షే త్రసహాయకులు ఆనందయ్య,సుబ్రహ్మణ్యం, రత్నయ్య,విజయ్, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహణ

## ఏడాదికో డిఎస్సీ పేరిట దగా చేసిన జగన్ రెడ్డి

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 26**

యువతకు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి మంగళవారం అన్నారు.ఇక ప్రతి ఏటా మెగా డీఎస్సీని నిర్వహించి యువ ఉపాధ్యాయు లతో విద్యారంగాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలబెడతామని అన్నారు. దీంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈడబ్ల్యూఎస్ మరియు దివ్యాంగ అభ్యర్థులకు వయసు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలబడ్డామన్నారు. యువత బాగుపడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించారని వాటన్నిటిని అధిగమించి మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులు తెస్తున్నారని నారా లోకేష్ ను కొనియాడారు. చంద్రబాబు తన 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో దాదాపు 13 డీఎస్సీలు నిర్వహించి లక్ష ఎనభై వేలకుకు పైగా పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులలో అధిక శాతం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనన్నారు. అయితే 2019 ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ ఇస్తానని మాట ఇచ్చిన జగన్ రెడ్డి గత ఎన్నికలకు రెండు నెలల ముందు డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశాడన్నారు.ఇక ప్రతి ఏడాది డీఎస్సీ అని అధికారం చేతుల్లో ఉన్నప్పుడు ఒక డీఎస్సీ కూడా ప్రకటించకుండా మెగా,జంబో,మినీ డీఎస్సీ అని కాలం గడిపేసి నిరుద్యోగులను జగన్ దగా చేశారని ఆయన విమర్శించారు.

# తనిఖీల్లో సీజ్ చేసిన వాహనాలు బహిరంగ వేలం

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 26**

మోటార్ వాహనాల తనిఖీ అధికారుల తనిఖిలలో నిబంధనములకు విరుద్ధముగా తిరుగుతున్న వివిధ వాహనాలను సీజ్ చేశామని వాటిని ఇపుడు బహిరంగ వేలం వేయనున్నట్లు పలమనేరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధుసూధన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్బంధించిన వాహనాలను పోలీస్ స్టేషన్ మరియు ఆర్.టి.సి.బస్టాండ్లలో ఉంచామని,ఇంతవరకూవీటి యజమానులు సకాలములో అపరాధ రుసుము చెల్లించనందు వలన ప్రభుత్వ నిబంధనల మేరకు సెప్టెంబరు 4వ తేదీ వేలం వేయనున్నట్లు ఆయన అన్నారు.కాగా ఈ వేలం పలమనేరు మోటార్ వాహనాల తనిఖి అధికారి కార్యాలయంలో, పుంగనూరు యూనిట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం, చిత్తూరు ఉపరవాణా అధికారి కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు.ఈ వేలంలో పాల్గొనదలచిన వ్యక్తులు కార్యాలయపు పనివేళల్లో వేలంలో పాల్గొనదలచిన ఆశావహులు ఆదార్ కార్డు మరియు 5వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని ఆయన ఆయన కోరారు.

## అశోక్ రాజుకు క్షత్రియుల అభినందనలు

# బిజెపి పటిష్టతకు కృషి

### వినాయక చవితి శుభాకాంక్షలు

**తిరుపతి/పెన్ పవర్, ఆగస్టు 26 :**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకమైన సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజెస్ వ్యవస్థాపకులు కొండూరు అశోక్ రాజును వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, అఖిల భారతీయ క్షత్రియ మహాసభ 1897 రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రాజు కోనేటి రవిరాజు, స్థానిక క్షత్రియ నాయకులు రామచంద్రరాజు, కే యం రాజు తదితరులు మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వినాయక చవితి వ్రతకల్పం పూజా విధాన పుస్తకాన్ని ఆవిష్కరించి ఉచితంగా పంపిణీ చేశారు. కొండూరు అశోక్ రాజు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి ఆ పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, ఇందుకు తమ వంతు సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని క్షత్రియ సోదరులు పేర్కొన్నారు. అశోక్ రాజు మాట్లాడుతూ తన క్రమశిక్షణకు, తనలో ఉన్న హిందూ భావజాలాలను గుర్తించి కొత్తగా పార్టీలో చేరిన తనకు పెద్ద పదవిని అప్పగించి మరింత బాధ్యతను పెంచారన్నారు. యుగపురుషుడు, హ్యాట్రిక్ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలో పార్టీ పటిష్టతకు బాధ్యతగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్, తన పదవికి కృషి చేసిన సీనియర్ బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనను సన్మానించిన క్షత్రియ సోదరులకు అభినందనలతో వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



# తిరుపతి నగరంలో భద్రత కోసం అమలు.

**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 26**






తిరుపతి పోలీస్ వారు నగరంలో ప్రజల భద్రత, నేర నిరోధక చర్యలను మరింత బలోపేతం చేయడానికిను అమలు చేయబోతున్నారు. ఈ వ్యవస్థ ద్వారా హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌసులు, తదితర ప్రదేశాలలో వచ్చే సందర్శకుల వివరాలు ఆధార్/ ప్రూఫ్తో నమోదు చేయబడతాయి. ఆ వివరాలు పోలీస్ రికార్డులతో అనుసంధానం చేయబడతాయి. నేర చరిత్ర కలిగిన వ్యక్తులు వస్తే వెంటనే అలర్ట్ వచ్చే విధంగా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. నగరంలో భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాం ఇప్పటివరకు 644 హోటల్స్ మరియు హోమ్ స్టే లను ఈ సిస్టమును ప్రవేశపెట్టాం. శ్రీ వి. హర్శవర్ధన్ రాజు, ఐ.పి.యస్ తిరుపతి నగరంలో భద్రత కోసం అమలు మరియు అది పనిచేసి విధానం పై జిల్లా ఎస్.పి శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐ.పి.ఎస్ గారు జిల్లా ప్రధాన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం నందు తెలియపరిచారు. జిల్లా ఎస్.పి మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రజలు మరియు భక్తుల భద్రత కోసంను అమలు చేయడం జరిగింది. నగరంలోని హోటల్స్, లాడ్జ్ లు, హోంస్టేలకు బయట జిల్లాలు నుంచి మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేటువంటి వారి యొక్క సమాచారాన్ని సేకరించి ఈపోర్టల్ ద్వారా వారి వివరాలు నమోదు చేస్తారు. ఇలా చేయటం ద్వారా అసాంఘిక కార్యకలాపాలు కు అడ్డుకట్టుగా ఈ సిస్టం ఉపయోగపడుతుంది. ఇలాంటి సిస్టం ఉండడం వల్ల కొన్ని సందర్భాల్లో కేసులను డిటెక్ట్ చేయుటకు ఎంతగానో తోడ్పాటు అవుతుంది. ఇప్పటికి 75% వరకు హోటల్స్, లాడ్జ్ లు, హోంస్టే ల వివరాలు పోర్టల్ నందు నమోదు చేసాము. ఇంకా 25% హోటల్ వారు వారి యొక్క డేటాను పొందుపరచాల్సి ఉంది. ఈ రోజు నుంచి దీన్ని మనం ప్రవేశపెడుతున్నాము అందులో వారి ఆధార్ కార్డు సబ్మిట్ చేయాల్సి ఉంటుంది వారి యొక్క ఐ ను కూడా ప్రవేశ పెట్టాలనుకుంటున్నాము ఈరోజు నుంచి కార్యాచరణ లోకి వస్తాయి సంబంధిత పోలీస్ స్టేషన్లను మరియు హోటల్స్ లోను ఈ సమాచారం ఉంటుంది. ఈ సిస్టం హోటల్ యజమానియానికి, హోమ్ స్టే, వారికి కూడా సేఫ్టీ గా ఉంటుంది.

సుమారు మూడు నెలల ముందు నుంచి కూడా ఈ సిస్టం పైన మేము వర్క్ చేస్తున్నాము, తిరుపతిలో పూర్తయిన తర్వాత శ్రీకాళహస్తిలో కూడా ఈ విధానాన్ని అమలుపరుస్తాము.

**ప్రధాన ప్రయోజనాలు:-**

తిరుపతి నగరంలో ప్రజల భద్రతను బలోపేతం చేస్తుంది. అనుమానాస్పద వ్యక్తులపై రియల్ టైమ్ మానిటరింగ్ సౌకర్యం ఉంటుంది. నేర నిరోధక చర్యలు, విచారణలు వేగవంతం అవుతాయి. హోటళ్లు, లాడ్జీలు, %ఆస్త్ర%లు, పోలీసులతో సమన్వయంతో పనిచేయవచ్చు. నేరాల నియంత్రణ – నేర చరిత్ర కలిగిన నేరగాళ్లను గుర్తించడం. ఫేక్ ఐడీ వాడకం అడ్డుకోవడం. తక్షణ గమనిక/అలర్ట్ వ్యవస్థ. పర్యాటకులకు భద్రత. ఈ క్రమంలో అన్ని హోటల్, లాడ్జ్, %ఆస్త్ర% యజమానులు, సంబంధిత సంస్థలు తప్పనిసరిగా వివరాలు నమోదు చేయాలని తిరుపతి పోలీస్ వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అత్యవసరం. ఈ కార్యక్రమం నందు శ్రీ వెంకట్రావు అదనపు ఎస్పీ అడ్మిన్, సాదిక్ అలీ ఎస్.బి, వినోద్ కుమార్ సి. ఐ సైబర్ ల్యాబ్, పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ థెరిస్సా 115వ జయంతి వేడుకలు

**కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 26**



కావలి పట్టణంలోని ప్రజావైద్య శాలలో ప్రముఖ వైద్య నిపుణులు మాజీ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ యన్. ప్రభాకర్ నాయుడు పర్యవేక్షణ లో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్. బాష, మరియు, స్వచ్ఛంద సంస్థ ల నిర్వహకులు విశ్వమాత మదర్ థెరరిస్సా115వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్ థెరరిస్సా 26-8-1910 సం,, లో ఆల్బెనీయ దేశంలో జన్మించిన రోమన్ క్యాతలీక్ సన్యాసిని భారత దేశమునకు సందర్శకురాలిగ వచ్చి భారతదేశం పౌరసత్వం పొంది 1950 వ సం,,లో మిషినరీస్ అఫ్ చారిటిని కలకత్తా నగరం నందు స్థాపించి భారత దేశంలోనె కాక ఇతర దేశములలో కూడ వ్యాపించెల మార్గదర్శం వహించి మురికి వాడల్లో అభాగ్యులు, నిరుపేదలకు,అనాదలకు, కుష్ఠ, క్షయ,వ్యాధి గ్రస్తులకు, మరణశయ్య పై ఉన్నవారికి, మదర్ థెరరిస్సా, చెరగని నవ్వు, కళ్ళల్లో కరుణ, నిష్కల్మష మనస్సుతో,వ్యక్తి గత జీవితాన్ని, త్యాగం చేసి, వారికి అమ్మగ మారి, సేవాభావం, అంకితభావం, దయాగుణంతో ఎన్నో సేవలు అందించారు అన్నారు. మదర్ థెరిస్సా అందించిన విశిష్ట సేవలకు,1962లో పద్మశ్రీ, 1972లో నెహ్రూ అవార్డు, 1979లో నోబెల్ బహుమతి, 1980లో భారత రత్న అవార్డులు లభించాయి అని తెలిపారు. మదర్ థెరిస్సా మరణించే నాటికి 123 దేశాలలో 610 సంఘాలు కలిగి, %ఃఇజ%, ఎయిడ్స్, కుష్ఠ, క్షయ, వ్యాధి గ్రస్తులకు, ధర్మశాలలు, అనాధ శరణాలయాలు, పాఠశాలలు స్థాపించి పేద, బడుగు, బలహీన వర్గాలకు,వ్యాధి గ్రస్తులకు ఎనలేని సేవలుఅందించారు సేవలందించారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ ఫౌండేషన్ యం. ప్రసాద్ రావు, వాయిస్ అఫ్ ముస్లీమ్ మైనారిటీ, మొఘల్ సలీమ్ బేగ్, హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాష, సంయుక్త సేవా సంస్థ జి. సురేంద్ర, టైమ్ టు హెల్ప్ నందిపాటి రమేష్, లోక్ సత్తా, యం. మాలకొండ రెడ్డి, షేక్ రఫీ అహమ్మద్, మాల్యాద్రి, విశ్రాంత హెడ్మాస్టారు అజిత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నలంద వరల్డ్ స్కూల్ నందు ఘనంగా వినాయక చతుర్థి వేడుకలు



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 26**

కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ నందు ఉన్న నలంద వరల్డ్ స్కూల్ నందు వినాయక చతుర్థి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మట్టితో తయారుచేసిన వినాయకుని కి విశేష పూజలు చేయడం జరిగింది అన్ని రకాల పిండి వంటలతో మహా నైవేద్యం సమర్పించారు. ఈ వేడుకలలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నలంద వరల్డ్ స్కూల్ కరస్పాండెంట్ ఫహీమ్ మాట్లాడుతూ వినాయక చతుర్థి అనే పండుగ చారిత్రాత్మక ప్రత్యేకత కలిగినదని వర్షాకాలంలో వచ్చే వర్షపు నీరు అనుగుణంగా చెరువులో వచ్చే మట్టితో వినాయక ప్రతిమలను చేసి అనేక రకాల ఔషధ గుణాలున్న పత్రాలతో పూలతో పండ్లతో పూజలు చేయడం ద్వారా మనమందరం ఆరోగ్యాన్ని ఆనందాన్ని పెంపొందించుకోగలమని తెలియజేశారు. ఇందులో భాగంగానే నలంద వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా మేడం మాట్లాడుతూ విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుని పూజించడం ద్వారా మనము అనేక ఆటంకాలు నుండి తప్పించబడి సర్వసుఖాలను పొందుతామని తెలియజేశారు. విద్యార్థులు ఈ సందర్భంగా మట్టి ప్రతిమలతోనే పూజ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది తల్లిదండ్రులు జయప్రదం చేశారు.

## ఉదయగిరి జిల్లా చేయాలని ఎమ్మార్వో కు వినతి పత్రం....

### వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి....



**సీతారాంపురం పెన్ పవర్ ఢఆగస్ట్ 26**

జిల్లాలోనే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఉదయగిరి జిల్లా కావాలని సీతారామపురం మండల వైసీపీ కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. ఉదయగిరి జిల్లా ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ మంగళవారం సీతారామపురం తహసిల్దార్ షేక్.ఫజిహా కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం బయట ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లా చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి బాలినేని మాబయ్య, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గా ప్రసాద్ యాదవ్, దేవమ్మ చెరువు, అయ్యవారిపల్లి ఉప సర్పంచ్ లు లకిడి బ్రహ్మయ్య, షేక్. ఖాసిం పీరా, వైసిపి నాయకులు పానేం చంద్రమౌళి, ధనార్జున్ ఖాజావలి, జైపాల్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు

**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 26 :**



తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని శ్రీకాళహస్తి, తిరుపతి, సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయడం మనగా..! హిందువుల తొలి పండగ అయిన పిల్లారి చవితిగా పిలిచే వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో శ్రీ వినాయక స్వామి వారిని పూజించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షిస్తున్నాం.

## డిఎస్సీ పరీక్షాఫలితాల్లో ప్రతిభ చూపిన పలమనేరు అభ్యర్థి

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 26**



రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రకటించిన డిఎస్సీ పరీక్షా ఫలితాల్లో రెండి రకాల పోస్టులకు పలమనేరు పట్టణానికి చెందిన కె.వి.మహేష్ బాబు తన ప్రతిభ చాటారని మంగళవారం మదర్ థెరిసా సీబీఎస్సీ పాఠశాల కరెస్పాన్డెంట్ రవీంద్రబాబు తెలిపారు.గతంలో అనేక సంవత్సరాలు మదర్ థెరిసా డిగ్రీకళాశాలలో గణితశాస్త్ర అధ్యాపకులు గా పనిచేసి ప్రస్తుతం ఇదే సంస్థ నిర్వహిస్తున్న సీబీఎస్సీ పాఠశాలలో గణితశాస్త్రాన్ని భోదిస్తున్న మహేష్ బాబు డిఎస్సీ పరీక్షలలో చూపిన ప్రతిభకు స్కూల్ అసిస్టెంట్ (గణితం)జిల్లాలో 4వ ర్యాంక్,మరియు టి. జి.టి(గణితం)జిల్లాలో 3వ ర్యాంకు సాధించారన్నారు.ఈసందర్భంగా విశేష ప్రతిభ చూపిన ఆయనను కరెస్పాన్డెంట్ తో బాటు చైర్మన్ సునీల్,డైరెక్టర్ రాజేంద్రరెడ్డి,సంస్థలోని ప్రిన్సిపాళ్లు,అధ్యాపకులు,విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ మంత్రి కాకాణిని సన్మానించిన పేట వైసిపి నేతలు

**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 26**

మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాకాణి పూజిత లను మంగళవారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ నేతలు ఘనంగా సన్మానించారు.ఇటీవల కాకాణి పలు కేసుల్లో అరెస్టై నెల్లూరు జిల్లా జైలు నుండి విడుదలైన విషయం విధితమే.ఈ నేపథ్యంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డులో ఉన్న జిల్లా వైసీపీ కార్యాలయంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని సూళ్లూరుపేట నియోజకవర్గ వైసిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసీపీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కాకాణి పూజిత లకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పోలీసులను దుర్భాషలాడిన శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పై వేదాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎస్డీసీసీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాయుడుపేట మాజీ



ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,పెళ్ళకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక,సూళ్లూరుపేట ఎంపీపీ అనిల్ రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి,నాయుడుపేట మండల వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,ఓజిలి వైసిపి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ కావేరిపాకం అశోక్ కుమార్,వైసీపీ నాయకులు జెట్టి వేణు యాదవ్,మునస్వామి నాయుడు, ముత్యాల రెడ్డి,పేర్నాటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఐడి కార్డులు, టైలు, బ్యాడ్జీలు పంపిణీ చేసిన ఎంఈఓ



**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 26**

కొండ బిట్రగుంట మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో రామిశెట్టి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి యం. జయమ్మ చేతుల మీదుగా ఐడి కార్డులు, టైలు, బ్యాడ్జీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా రామిశెట్టి సుబ్బారావు పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా రామస్వామి పాలెం గిరిజన విద్యార్థులకు సరస్వతీ నమస్తుభ్యం మండల కమిటీ చైర్మన్ %ఖ%. ప్రసాదరావు అల్పాహారం కోసం 2500 రూపాయలు ఎంఈఓ కి అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు "పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో మట్టి వినాయకులను తయారు చేసిన విద్యార్థులకు ఎంఈఓ బహుమతులు అందజేశారు. తదుపరి ఇటీవల బదిలీపై వెళ్లిన పాఠశాల ఉపాధ్యాయిని డేగా. విజిత ను పాఠశాల ఉపాధ్యాయులు ఎంఈఓ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని సుజాత, సరస్వతీ నమస్తుభ్యం మండల కమిటీ చైర్మన్ మద్దులూరి ప్రసాదరావు, ట్రస్ట్ కన్వీనర్ మెతుకు రాజేశ్వరమ్మ గారు, ఉపాధ్యాయులు బ్రహ్మయ్య శ్రీమతి విజయలక్ష్మి, %పుష్పల% లు రవి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఇంచార్జ్ శానం హరి

### కావలి పట్టణ అభివృద్ధి ప్రదాత కావ్య కి ధన్యవాదాలు తెలిపిన 18 వ వార్డు ప్రజలు.

**కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 26**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆధునిక టెక్నాలజీతో అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం 18 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శానం హరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ను శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి ఆదేశాల మేరకు వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డు విధానం పై18 వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఇటువంటి స్మార్ట్ ఆలోచనలు ఉన్న వ్యక్తి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా ఉండటం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చేసుకున్న పుణ్యం అని కొనియాడారు. అదేవిధంగా కావలి పట్టణం అభివృద్ధి ధ్యేయంగా కావలి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నిరంతరం



కావలి నియోజకవర్గాన్ని కాపు కాస్తున్న ఎమ్మెల్యేకి 18 వ వార్డు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు అధ్యక్షుడు పులిశెట్టి మాలకొండయ్య, ఉపాధ్యక్షుడు ఎస్.కె సుల్తాన్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర ప్రసాద్, మరియు వార్డు కమిటీ సభ్యులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 40,000 వేలు రూపాయల వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన టిడిపి నాయకులు ఇందుపూరు రామ్ మోహన్ రెడ్డి.

**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 26**

కోవూరుపల్లి అంబేద్కర్ కాలనీ, కాలనీ, హరిజనవాడ ఈ మూడు చోట్ల 40,000 రూపాయల విలువ కలిగిన వినాయక విగ్రహాలను టిడిపి నాయకుడు ఇందుపూరు రామ్ మోహన్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి అభివృద్ధి చేసిన పనులు : స్ట్రీట్ లైట్స్ మరియు మూడు స్తంభాలు వేశారు, ఎస్టీ కాలనీలో అంగన్వాడి దగ్గర వర్షానికి సెప్టిక్ ట్యాంక్ నీళ్లు నిండి పిల్లలు అంగన్వాడికి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటే సెప్టిక్ ట్యాంక్ పూడ్చి మట్టి తోలించారు, కొవ్వూరు పల్లి స్కూల్ కి గేట్స్ పెట్టించారు,



పోలేరమ్మ గుడికి అభివృద్ధికి సహకరించారు, కొవ్వూరుపల్లి సచివాలయం మరియు పబ్లిక్ వెయిట్ చేసే ప్రదేశాలలో కూర్చోవడానికి సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు, సచివాలయానికి మైక్ సౌండ్ బాక్స్ స్పాన్సర్ చేశారు, అంబేద్కర్ నగర్ కాలనీకి ఎమ్మెల్యే తో మాట్లాడి ఎమ్మెల్యే గ్రాండ్ కింద రెండు సిమెంట్ రోడ్లు శాంక్షన్ తీసుకువచ్చి రోడ్స్ వేయించారు, కొవ్వూరు పల్లి మసీదు దగ్గరతో చెట్లను తొలగించారు అక్కడే రెండు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయించారు, వినాయక చవితి సందర్భంగా కోవూరు పల్లి పంచాయతీలో మొత్తం మూడు వినాయక విగ్రహాలు స్పాన్సర్ చేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఉప్పాల జాలరావు



**కావలి రూరల్: పెన్ పవర్- ఆగస్టు 26**

కావలి రూరల్ మండల పరిధిలోని సిరిపురం పంచాయతీలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పాల జాలరావు ఆధ్వర్యంలో సిరిపురం, నారాయణపురం, గ్రామంలోని ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పాల జాలరావు మాట్లాడుతూ మా ఎమ్మెల్యే దాగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు సచివాలయ సిబ్బందితో కలిసి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆధునిక టెక్నాలజీతో స్మార్ట్ కార్డుల రూపంలో అందజేస్తున్న రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి విజయ్ కుమార్, టిడిపి నాయకులు నాయుడు రాంప్రసాద్, పెంచాల ప్రసాద్ నాయుడు, రవి నాయుడు, ఎస్.కె బాజీ, పి అజయ్,కన్ని కేశవులు, డీలర్ శివయ్య, వీఆర్వో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 26**

బోగోలు మండలం కోవురుపల్లి పంచాయతీకి చెందినటువంటి షేక్ ఖాదర్ భాషా ఆరోగ్యం బాగాలేక చెన్నై విజయ హాస్పిటల్ లో మరణించారు, షేక్ ఖాదర్ బాషా భార్య షేక్ ఫర్జానా కు 3,04,745/- (మూడు లక్షల నాలుగు వేల ఏడువందల నలభై అయిదు రూపాయలు ) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కావలి శాసనసభ్యులు దగూమాటి వెంకట కృష్ణారెడ్డి సహకారంతో అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కోవురుపల్లి టీడీపీ నాయకులు ఇందుపురు రామ మోహన్ రెడ్డి, నాటకరాని శీనయ్య, నాటకారని రంగయ్య, నాటకారని భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## చందనాలంకారంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 26 :**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి మంగళవారం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ ఆధ్వర్యంలో పలు రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం పలు రకాల పుష్పాలతో స్వామి వారిని చందనాలంకారం చేసి విశేష హారతులు ఇచ్చారు.

## శ్రీకాళహస్తిలో ఎరువు దుకాణాల తనిఖీ







**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 26 :**

శ్రీకాళహస్తిలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు, టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నిల్వ ఉన్న యూరియా, దుకాణా లైసెన్సును పరిశీలించారు. రైతులకు వారు సాగు చేసిన పంట విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకొని ఎరువులు అమ్మకాలు చేపట్టాలని దుకాణదారులకు సూచించారు. ఆధార్ కార్డు ద్వారా ఆన్లైన్ పద్ధతిలోనే విక్రయించాలని తెలియజేశారు.

# వినాయకుని విగ్రహం కై వెళుతూ రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 26**

పెళ్లకూరు మండల పరిధిలోని 71 వ జాతీయ రహదారి చంబడి పాలెం గ్రామం వద్ద స్కూటర్లో వెళుతూ ప్రమాదానికి గురై రక్త గాయాల పాలయ్యారు. వివరాల మేరకు పెళ్లకూరు మండలంలోని ఇసుక తాగేలు గ్రామానికి చెందిన 1) వంశీ 2) చక్రి ఇరువురు వినాయకుని విగ్రహం కై నాయుడుపేటకు ద్విచక్ర వాహనంలో వెళుతున్న సమయంలో మంగళవారం రాత్రి 9-16 నిమిషాలకు రోడ్డు సమీపంలో ఉన్న స్తంభాలను కొట్టి తీవ్ర రక్త గాయాలకు గురయ్యారు. ఈ ప్రమాదం సంఘటనపై స్పందించిన హైవే మొబైల్ డ్యూటీలో ఉన్న హోంగార్డ్ మైకేల్ గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వెంటనే నాయుడుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించారు. ఈ ప్రమాద సంఘటనపై పెళ్లకూరు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆనందంగా రేపటి దినం వినాయక చవితి పండుగను ఆనందంగా జరుపుకుంటాం అనుకున్న వీరు ప్రమాదానికి గురి కావడం ఆ కుటుంబీకులకు అశాంతిని మిగిల్చింది. ఈ వార్త విన్న ఆ గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## అబాక గ్రామంలో క్యూఆర్ కోడ్ గల రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణి



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 26**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం అబాక గ్రామంలో ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రవేశపెట్టిన నూతన రేషన్ స్మార్ట్ కార్డులను మంగళవారం లబ్ధిదారులకు ఎంపీటీసీ దెయ్యాల పద్మమ్మ, సర్పంచ్ తుమ్మ రంజిత్, డీలర్ దెయ్యాల చాందిని,చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్డుల్లో క్యూఆర్ కోడ్, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి యజమాని ఫోటో మాత్రమే ఉంటాయి. రాజకీయ నాయకుల చిత్రాలు లేకుండా రూపొందించిన వీటిని ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్ధన్, నక్క హరిబాబు, మునిరాజ , ఏలిమెటి కృష్ణయ్య సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ దెయ్యాల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మరియు రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు ఆనం, నారాయణ




**బ్యూరో రిపోర్టర్ : పెన్ పవర్- నెల్లూరు (ఆగష్టు 26)**

ఆంధ్రప్రదేశ్ రాష మరియు నెల్లూరు జిల్లా ప్రజలందరికీ విఘ్నాలను తొలగించే గణనాథుడు సకల శుభాలు ప్రసాదించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మరియు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకాంక్షించారు. బుధవారం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని మంత్రులు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా వినాయక చవితి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి సకల శుభాలు ఆ గణనాథుడు అందించాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వంపై, ప్రజలందరిపై వినాయకుని ఆశీస్సులు పుష్కలంగా ఉండాలని ఆ గణనాథుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రులు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక స్వామి మట్టి విగ్రహాలను పూజిద్దాం








**శ్రీ కాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 26 :**

చిందేపల్లి ఎస్టీ కాలనీలో యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా యువ నేస్తం అసోసియేషన్ తరపున ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు .యువ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం పరిరక్షించుకుంటే అది మనల్ని రక్షిస్తుందని, కాలుష్య రహిత మట్టి వినాయకుని రంగులతో కూడిన వినాయక స్వామి విగ్రహాల వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు నీటి కాలుష్యం కూడా జరుగుతోందని కాబట్టి అందరూ వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే ప్రతిష్టించి, భక్తిశ్రద్ధలతో పూజించి, నిమజ్జన కార్యక్రమం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ,మండల కోఆర్డినేటర్ అరుణ,వాలంట్రీలు మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేనిదే విగ్రహాలు ఏర్పాటు చెయ్యద్దు : ఆర్డీవో భవాని



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 26**

వినాయకచవితి పండుగ సందర్భంగా జరిగే రోజులలో విగ్రహాలు నెలకొల్పడానికి తప్పనిసరిగా ఆన్లైన్ అనుమతి అవసరమని పలమనేరు ఆర్డిఓ భవాని పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. పండుగ సందర్భంగా మండపాలవద్ద అధిక శబ్దాలు చేయకూడదన్నారు. రాత్రి 10గంటల తరువాత అల్లరి చిల్లర ఆటలు ఆపేయాలని సూచించారు.నిబంధనలు అతిక్రమించితే చర్యలు తప్పదని హెచ్చరించారు. ప్రధానంగా మట్టి విగ్ర హాలను వాడాలని, కోరారు.ప్రమాదాలకు తావిచ్చే పరిస్థితులు, అనారోగ్య సమస్యలకు తావిచ్చే ఎలాంటివైనా నిషేధమన్నారు.ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు డీఎస్పీ డేగల ప్రభాకర్,సీఐ నరసింహరాజు, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి,తహసిల్దార్ ఇన్బనాదన్ తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ బి. ఎస్.సి. (నర్సింగ్), బి.పి.టి- బి. ఎస్.సి. అల్లైడ్ హెల్త్ సైన్సెస్ కోర్సులకు 2వ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహణ




**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు26.**

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్ యూనివర్సిటీ), తిరుపతి నందు 2025 -26 వ విద్యా సంవత్సరానికి గాను బి. ఎస్.సి. (నర్సింగ్), బి.పి.టి - బి. ఎస్.సి. అల్లైడ్ హెల్త్ సైన్సెస్ కోర్సుల నందు ప్రవేశం కొరకు 2వ విడత వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఆగష్టు 28 నుండి 29 వ తేదీ వరకు స్విమ్స్ వెబ్సైట్ నందు పొందు పరచిన లింకు ద్వారా కోర్సుల ఎంపికను చేసుకోవలసిందిగా కోరడమైనది. దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులకు మరియు ద్వారా సమాచారం ఇవ్వబడుతుంది. 2వ విడత కౌన్సిలింగ్ కు ఖాళీ సీట్ల సంఖ్య, ఫీజు వివరములు, ఎంపిక విధానం, వెబ్ ఆప్షన్ లింక్ మరియు ఇతర వివరముల కొరకై స్విమ్స్ వెబ్సైటును సందర్శించ వలసిందిగా కోరడమైనది.

# వినాయక ఉత్సవాల్లో విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు26**

వినాయక చవితి పండగ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహాలు,నిమజ్జనం ఏర్పాట్లలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని తిరుపతి జిల్లా విద్యుత్ పర్యవేక్షణ అధికారి పి.సురేంద్ర నాయుడు అన్నారు. మంగళవారం నాయుడుపేట విద్యుత్ కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో విద్యుత్ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక మండపాల దగ్గర విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని చూసించారు.జూనియర్ లైన్మెన్ లు లైన్ ఇన్స్పెక్టర్ లు వినాయక విగ్రహాలు నిమజ్జనం,ఊరేగింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.వినియోగదారులు సమస్యలు 1912 కాల్ సెంటర్ కు పరిసర ప్రాంతాల్లోణి లైన్ మాన్ లకు తెలియజేసి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సూచనలు చేసారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన బోగోలు మండల టిడిపి అధ్యక్షుడు

**మాలేపాటి నాగేశ్వరరావు**



**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 26**

బోగోలు మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు బోగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణం లో ఆ ప్రాంత పెద్దల పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆహ్లాదకరమైన వాతావరణం లో ఈ వినాయక చవితి మహోత్సవాలను జయప్రదం చేయాలని నిమజ్జనానికి వాహనాలలో విగ్రహాలను తరలించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.

## విపిఆర్ నివాసంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ అర్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బ్యూరో రిపోర్టర్: పెన్ పవర్- నెల్లూరు( ఆగస్టు 26)**

నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో యువ నాయకులు డాక్టర్ అర్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టిడిపి ముఖ్య నాయకులు అభిమానుల సమక్షంలో వేమిరెడ్డి దంపతులు యువ నాయకులు డాక్టర్ అర్జున్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. యువ నాయకులు డాక్టర్ అర్జున్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వారు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మురళి సుప్రజ, బుచ్చిరెడ్డిపాలెం టిడిపి అర్బన్ రూరల్ మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్ గార్లతోపాటు బుచ్చి పట్టణ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయాధికారులు



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 26**

పట్టణంలోని ఎరువుల దుకాణాన్ని జిల్లావ్యవసాయ అధికారి జే.మురళీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం పలమనేరు పట్టణంలో పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.ఇందులో భాగంగా మదనపల్లె రోడ్డు నందున్న మన గ్రోమోర్ సెంటర్లో నిల్వ ఉన్న ఎరువులను, వాటికి సంబంధించి రికార్డులను పరిశీలించారు.దుకాణంలో డిబిటి విధానాన్ని సమీక్ష నిర్వహించి, ఎమ్మార్పీ ధరలకు రైతులకు ఎరువులు అందించాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ.పుంగనూరు శివకుమార్,మండల వ్యవసాయశాఖ అధికారిణి సంధ్యా,ఏ.ఈ.ఓ. కుమార్ నాయుడు తదితరులు పాల్గొనారు.

# కుందేరు వాగు వాస్తవ భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయండి

## కుందేరు ఆధునికీకరణకు ప్రత్యేక ప్రణాళిక - ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.

## వివిధశాఖల అధికారులతో కుందేరు వాస్తవ స్థితిగతులపై సమీక్ష.





**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 26**

చీరాల,వేటపాలెం ప్రాంతాల అనుసంధానంగా ప్రవహిస్తున్న కుందేరు వాగు ఆధునీకరణ పై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు.చీరాల పట్టణంలోని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో చీరాల ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు అధ్యక్షతన కుందేరు ఆధునికీకరణ,వాస్తవ భౌగోళిక పరిస్థితులపై ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో కుందేరు వాస్తవ స్థితిగతులపై అధికారులతో ఎమ్మెల్యే కొండయ్య సుదీర్ఘంగా చర్చించారు .ఈక్రమంలోనే కుందేరు భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయాలనీ అధికారులను అయన ఆదేశించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ సహజసిద్ధంగా ఏర్పడిన కుస్రు కాలువ ఒక్కనొక సమయంలో నియెజకవర్గ ప్రజలతో పాటుగా జిల్లాలోని అనేక ప్రాంతాల ప్రజలకు రైతులకు ఎంతో ఉపయెగకరంగా వుండేదన్నారు .కాలక్రమేపి అనేక ప్రాంతాలలో కుందేరు ను అసంబద్ధంగా పూడ్చివేయడం ,ఆక్రమణలు చేయడం ,వ్యర్దాలు వేయడం వంటి అనేక కారణాల వల్లనా కుందేరు తన సహజసిద్ధమైన ఔనత్యాన్ని, ఉనికి కోల్పోయిందన్నారు .ఫలితంగా మురికి కూపంగా మారిపోయిందన్నారు .గతంలో అనేక వరదలు ,బారి వర్షాల నుంచి మన ప్రాంత ప్రజలను కాపాడిన చరిత్ర కుందేరుకుందన్నారు .అయితే నాటి పరిస్థితులకు బిన్నంగా నేడు కుందేరు వాగుందన్నారు .ముఖ్యంగా ఈపూరుపాలెం పాలెం స్ట్రయిట్ కట్ ,వేటపాలెం స్ట్రయిట్ కట్ కాలువల వద్ద కుందేరు వాగును పూర్తిగా మూసివేశారన్నారు .తద్వారా కుందేరు లో నీటి ప్రవాహం లేక ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి ,,అపరిశుభ్రంగా మారిందన్నారు .ఈక్రమంలోనే కుందేరు కాలువను తిరిగి ప్రజాప్రయెజనార్ధం తీర్చిదిద్దాలనే ఉదేశ్యంతో ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో కుందేరు అంశం పై చర్చించామన్నారు.ఈనేపథ్యంలోనే అధికారులతో మొదటిగా సమీక్ష నిర్వహించామని ,,సమావేశంలో అధికారులకు నియెజకవర్గంలోని కుందేరు వాగు వాస్తవ పరిస్థితులు ,నేటి భౌగోళిక హద్దులు,ఆక్రమణలు ,ఆధునికీకరణకు చేపట్టాల్సిన అంశాలతో ఓనివేదిక సిద్ధం చేయాలనీ ఆదేశించామన్నారు.తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,,,కుందేరును అన్ని విధాలా అభివృద్ధి చేసి ,,ప్రజలకు అన్ని విధాలా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం అధికారులతో మొదటి సమావేశం మాత్రమై నిర్వహించామని ,,, మరో రెండు సమావేశాలు అనంతరం పూర్తి నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతామని స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర పూజకు సిద్ధమైన పూజా సామాగ్రి





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 26**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ప్రధాన కోడళ్ళలో విగ్నేశ్వర పూజ సామాను పత్రి అమ్మకానికి సిద్ధంగా ఏర్పాటు చేశారు. మెయిన్ బస్టాండ్ సెంటర్,రథం సెంటర్, కూరగాయల మార్కెట్, చావాలి బస్టాండ్ సెంటర్ అద్దేపల్లి మసీదు వద్ద,లంక గ్రామాల నుండి రైతులు తెచ్చిన మామిడి,ఉసిరి, మారేడు,నేరేడు, నెలవంక, దుర్గార,చంగల్వ తదితర పత్రి సిద్ధం చేసి అమ్మకానికి ఉంచారు.వినాయక చవితి పత్రి తో, స్వామివారి ప్రతిమలతో వీధులన్నీ కళకళలాడాయి. విఘ్నేశ్వరుని నవరాత్రుల పూజల విశిష్టతల ఆధారంగా,పత్రి యొక్క ప్రాముఖ్యత ఆధారంగా భక్తులు, కొనుగోలు దారులతో వీధులన్నీ కిక్కిరిశాయి దీంతో భట్టిప్రోలు గ్రామంలోని వీధులన్నీ సందడి నెలకొంది.

# విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలకు శుభం కలగాలి : ప్రత్తిపాటి

**పార్వతీసుతుని పూజావిధానంలో ఎన్నో ఆరోగ్య రహస్యాలు.**

**పర్యావరణహిత వినాయకుని పూజించి ప్రజలకు ఇబ్బందిలేకుండా పండుగ జరుపుకుందాం. : మాజీమంత్రి ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 26:**

గణనాథుడు, పార్వతీపుత్రుడు, విఘ్నాలను హరించే విఘ్నేశ్వరుని అనుగ్రహం...చల్లని చూపులతో ప్రజలకు శుభం కలగాలి. వినాయక చవితి పర్వదినం మనందరికీ సుదినం. ఏడాదిలో అతి ప్రధాన పండుగైన వినాయక చవితిని ప్రజలందరూ పర్యావరణ హితంగా జరుపుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆశిస్తున్నాను. పాలవెల్లితో అలంకరించిన పార్వతీసుతుని పూజావిధానంలో ఎన్నో ఆరోగ్య రహస్యాలున్నాయి. ఔషధ గుణాలున్న పత్రాలతో సంకట హర మూర్తిని పూజించడం వల్ల ఆరోగ్యంతో పాటు, ఐశ్వర్య సిద్ధి.. ఆయురారోగ్యాలు కలుగుతాయి. గణేశుని మండపాలకు ఉచిత విద్యుత్ అందచేయాలన్న కూటమిప్రభుత్వ నిర్ణయంతో వినాయకుని మందిరాలతో పాటు, ఊరూరా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహ పందిళ్లు, చుట్టుపక్కల పరిసరాలు విద్యుత్ వెలుగులతో కళకళలాడుతాయి. శ్రుతిమించిన ధ్వని కాలుష్యం, బాణసంచా కాల్పులతో ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో లంబోదరుని పూజించి, తాము చేపట్టే ప్రతి కార్యంలో విజయం సాధించాలని ఆ గణేశుని ప్రార్థిస్తూ,నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకు, అభిమానులకు భక్తిపూర్వక వినాయకచతుర్థి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలియచేశారు.

# ప్లాస్టిక్ వాడకంపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 26:**

చిలకలూరిపేట: పట్టణంలోని రైతు బజార్లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని నివారించడానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ రావు, రైతు బజార్ ఈవో షేక్ కాజాతో పాటు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.పట్టణంలోని షాపుల్లో తనిఖీలు నిర్వహించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్న వ్యాపారులకు జరిమానా విధించారు.శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ రావు మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడే వారిపై తనిఖీలు కొనసాగిస్తామని, వారికి జరిమానా విధిస్తామని తెలిపారు. అంతేకాకుండా, దుకాణదారులు కొనుగోలుదారులకు జనపనారతో చేసిన జ్యూట్ బ్యాగులను అమ్మాలని, అలాగే కొనుగోలుదారులు తమ ఇంటి నుంచి చేతి సంచులను తెచ్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ డ్రైవ్ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో ఒక భాగం. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణానికి మేలు చేసే ప్రత్యామ్నాయాలను వాడాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

## గణపతి నవరాత్రోత్సవాలు

# సంతోషంగా జరుపుకోవాలి

**విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం -ఉత్సవాలను రాజకీయాలకతీతంగా జరపాలి**

**శాంతియుతంగా భక్తి భావంతో నిర్వహించాలి**

**ప్రగతి సారధిసీఎం చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధి సంక్షేమం**

**ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు -ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 26:**

విజయ గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరూ ఐక్యమత్యంతో ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు ఆయన వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి ప్రతీక అని గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలన్నారు.సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రుత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలన్నారు. గణేష్ ని ఆశీస్సులతో అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ప్రతీక అన్నారు. ప్రతి వాడలో ప్రతి గడపలో ప్రతి వీధిలో పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రగతి సారధి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రజలకు సంక్షేమానికి బాటలు వేస్తుందన్నారు. ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం అద్భుత రూపకల్పనలతో అభివృద్ధి దిశగా కృషి చేస్తోందన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని వేడుకున్నారు.వినాయక చవితి వేడుకలను రాజకీయాలకతీతంగా భక్తి భావంతో ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# విఘ్నాలు తొలగి, విజయాలు దరిచేరి,ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి

**ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన,గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటకం అంకారావు**



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు::26**

సర్వ విఘ్నాలను అధిగమించి, జయమును కలిగించే వినాయకుడి ఆశీర్వాదములతో అన్ని రంగాలలోను ముందుండాలని, సంపూర్ణ ఆరోగ్యముతో జీవించాలని,జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు అకాంక్షించారు. కూటమి నాయకులకు,వీర మహిళలకు, ప్రజలకు ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల సహకారంతో,కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తూ,వారి అభిమానాన్ని చూరగొంటుందని చెప్పారు.ఇచ్చిన ప్రతి హామీను నెరవేరుస్తూ,ప్రతి పేదవాడి కుటుంబాల్లో ఆనందం నింపుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా వినాయక ఉత్సవ మండపాలకు,ఉచిత విద్యుత్ అందించటంతో పాటు,రానున్న దసరా సందర్భంగా కూడా ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను,ఏడాది పాలనలోనే చక్కదిద్ది,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని,అంకారావు వెల్లడించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా తీసుకొని,గత తప్పిదాలను సరిచేస్తూ,భావి తరాలకు బంగారు భవిష్యత్తు అందించేలా,ఉమ్మడి ప్రణాళికతో, రాజకీయాలకు అతీతంగా ఆంధ్రప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలనను అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు నమ్మకంతో గెలిపిస్తే,కూటమి ప్రభుత్వం ప్రజాసేవతో ఆ ఋణం తీర్చుకుంటుందన్నారు.ఏడాది పాలనలోనే,ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలందరికీ తెలుసని, రానున్న కాలంలో కూటమిప్రభుత్వం అభివృద్ధివైపు పరుగులు తీస్తూ,నవ్యఆంధ్రదిశగా ముందుకువెళుతుందన్నారు.ఉప ముఖ్యమంత్రిగా,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో కొత్త వెలుగులు వచ్చాయని తెలిపారు.గ్రామాలు అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలన్న,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆ దిశగా వేసిన అడుగులు సత్ఫలితాలు ఇచ్చాయని పేర్కొన్నారు. గౌరవ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గారి నేతృత్వంలో గురజాల నియోజకవర్గంలో ఏటువంటి విభేదాలు లేకుండా, కలిసి పని చేస్తూ,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,విజయాలు సిద్ధించాలని అంకారావు ఆకాంక్షించారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాటుపడాలి : ఎమ్మెల్యే






**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 26**

చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య . ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కమిటీ , పార్లమెంట్ కమిటీ మండల గ్రామ కమిటీ అనుబంధ కమిటీలు ఎంపిక క్షేత్రస్థాయిలో పార్టీ నేతలతో చర్చించి పార్టీ నాయకులు కార్యకర్త అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం జరిగింది. పార్టీ కోసం క్రమశిక్షణ అంకితభావంతో పనిచేసే నాయకులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రామ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం..




**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 26**

మట్టిగణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా పట్టణంలో జనసేన పార్టీ ఆద్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, ఈ సారి మట్టి గణపతులను ఉపయోగించి పండుగ జరుపుకోవాలని అన్నారు. “మన సంప్రదాయ పండుగలను పర్యావరణ హితంగా చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని మట్టి గణపతుల ద్వారా సముద్రాలు, చెరువులు, బావులు కాలుష్యానికి గురి కావన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణం అందించడమే జనసేన లక్ష్యమని పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు తామంతా పనిచేస్తున్నమన్నారు . ఈ కార్యక్రమంలో ఆంధ్ర సెంట్రల్ జోన్ కమిటీ సభ్యులు తోట రాజ్ కుమార్ , యువ నాయకులు అశోక్ కుమార్ పాలవలస శ్రీనివాస్, కదలి లక్ష్మణ్, రాధా రంగా మిత్రమండలి బాపట్ల జిల్లా అధ్యక్షుడు గోకుల్ కిరణ్ బాబు, లక్కాకుల నాగేశ్వరరావు, ఏరియా హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.